గుండె జబ్బుల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి


మాట్లాడుతున్న డాక్టర్ మల్‌రెడ్డి హనుమంతరెడ్డి

దిల్‌సుఖ్‌నగర్: చిన్న వయసులోనే గుండె జబ్బుల బారిన పడి మృత్యువాత పడుతున్న వారి సంఖ్య పెరిగిపోతుందని కేర్ హాస్పిటల్ కార్డియాలజిస్టు డాక్టర్ మల్‌రెడ్డి హనుమంతరెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ఆర్‌కేపురం డివిజన్‌లోని ఇన్‌కమ్ టాక్స్ కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం కేర్ హాస్పిటల్ సహకారంతో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గుండె జబ్బుల బారిన పడటానికి అసమతుల్య ఆహారం, శరీరానికి సరైన వ్యాయామం లేకపోవడమే ప్రధాన కారణమన్నారు. గుండె జబ్బులు వచ్చే సమయంలో ఆయాసం, చెమటలు పట్టడం, కళ్లు తిరగడం నడక తర్వాత లేక వ్యాయామం తర్వాత ఇబ్బంది ఎక్కువ కావడం, వాంతులు గుండెజబ్బు లక్షణాలుగా పరిగణించాలని సూచించారు. అనంతరం సీపీఆర్‌పై అవగాహన కల్పించారు. శిబిరంలో పాల్గొన్న వారికి వైద్య పరీక్షలు నిర్వహించిన ఉచితంగా మందులు అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ మేనేజర్ నాగరాజ్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు ఉపేందర్ రెడ్డి, కాలనీ సొసైటీ ప్రతినిధులు రమేష్ బాబు, రాజేశ్రీ రామారావు, వెంకటేశ్వర్లు, అన్నపూర్ణ, విజయలక్ష్మి, మునిపల్లె శ్రీనివాస్, భగత్ పాల్గొన్నారు.

కాలనీ అభివృద్ధిలో సంక్షేమ సంఘాల పాత్ర కీలకం


భవనం ప్రారంభిస్తున్న ఎంపీ ఈటల రాజేందర్

నాగోలు: కాలనీ అభివృద్ధిలో సంక్షేమ సంఘాల పాత్ర కీలకమని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. నాగోల్ డివిజన్ పరిధి సాయినగర్ కాలనీలో సొంత నిధులతో నిర్మించిన నూతన కమ్యూనిటీ హాల్‌ను ఆదివారం ఎంపీ ఈటల, కార్పొరేటర్ చింతల అరుణసురేందర్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. సాయినగర్ కాలనీలో వేధిస్తున్న సమస్యలన్నీ దశలవారీగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సామ రంగారెడ్డి, కార్పొరేటర్లు నరసింహా రెడ్డి, పవన్‌కుమార్, సాయినగర్ కాలనీ అధ్యక్షులు మల్లారెడ్డి, ఉపాధ్యక్షులు మల్లప్ప, జనరల్ సెక్రటరీ యుగంధర్ రెడ్డి, ట్రెజరర్ కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

ఖాతాదారులకు ఉత్తమ సేవలందిస్తున్నాం


మాట్లాడుతున్న రాజు

దిల్‌సుఖ్‌నగర్: ది సిటిజన్ కోఆపరేటివ్ సొసైటీ 5 రాష్ట్రాల్లో 42 శాఖలతో పనిచేస్తూ రూ. 4000 కోట్లు బిజినెస్‌తో ఉత్తమ సేవలందిస్తుందని చైర్మన్ పి.ఆర్.వి.ఎస్ రాజు అన్నారు. ఆదివారం కొత్తపేటలో నిర్వహించిన సరూర్‌నగర్ శాఖ ఖాతాదారుల సమావేశం ఆయన పాల్గొని మాట్లాడారు. ఖాతాదారులకు తమ సొసైటీ అత్యధిక వడ్డీ ఇస్తుందన్నారు. సేవింగ్స్ ఖాతాలపై డైలీ బ్యాలెన్స్ మీద 6.5 శాతం వడ్డీ అందజేస్తోందని ఎలాంటి ఇబ్బందులు లేకుండా సేవలు అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో శాఖ మేనేజర్ సతీష్, మేనేజింగ్ డైరెక్టర్ సుబ్బాయ్య, సోమలింగంగౌడ్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి పనులు

కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి

మన్సూరాబాద్: డివిజన్‌లో ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి అన్నారు. హయత్‌నగర్ పరిధిలోని పవనగిరికాలనీలో ఆదివారం మార్నింగ్‌వాక్‌లో భాగంగా కాలనీలో పర్యటిస్తూ స్థానికులతో మాట్లాడారు. కాలనీలో మిగిలిపోయిన భూగర్భ డ్రైనేజీ, సీసీ రోడ్డు పనులకు నిధులు మంజూరు చేయిస్తానని తెలిపారు. కాలనీలో ఉన్న భారీ చెట్టుతో తలెత్తుతున్న ఇబ్బందులపై అటవీశాఖ అధికారులతో చర్చించి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఆయన వెంట శ్రీధర్‌గౌడ్, యాదగిరియాదవ్, రఘు, విష్ణుప్రసాద్, నరేష్, నర్సింహా, సునిల్, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీకాంత్ ఉన్నారు.


కాలనీలో పర్యటిస్తున్న కార్పొరేటర్ నర్సింహారెడ్డి

ఉత్సాహంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం


సమ్మేళనంలో పాల్గొన్న ప్రశాంత్‌వర్మ

సైదాబాద్: సైదాబాద్ డివిజన్ పరిధిలోని మాధవ్‌నగర్ కాలనీలోని సరస్వతి శిశు మందిర్‌లో 2003–04లో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరిగింది. ఆదివారం 20 ఏళ్ల తర్వాత కలిసిన నాటి స్నేహితులు తమ జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆనందంగా గడిపారు. పూర్వ విద్యార్థి హనుమాన్ సినిమా దర్శకుడు ప్రశాంత్‌వర్మ నాటి మధుర స్మృతులను గుర్తు చేసుకొని సందడి చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అకాడమిక్ కార్యదర్శి పి.ఆశ, పూర్వ విద్యార్థులు వంశీకృష్ణ, శ్రావణి, ప్రత్యూష, హరికృష్ణ, హరిప్రియ, దినేష్ పాల్గొన్నారు.

మున్నూరుకాపు కార్పొరేషన్‌కు రూ.2వేల కోట్లు కేటాయించాలి

కాచిగూడ: మున్నూరుకాపు కార్పొరేషన్‌కు ప్రతి సంవత్సరం రూ.2వేల కోట్ల నిధులు కేటాయించాలని మున్నూరుకాపు సంఘం తెలంగాణ వర్కింగ్ ప్రెసిడెంట్ చల్లా హరిశంకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం బర్కత్‌పురలోని సంఘం కార్యాలయంలో చల్లా హరిశంకర్ అధ్యక్షతన మున్నూరు కాపు సంఘం రాష్ట్ర స్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మున్నూరుకాపు సంఘం గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు ఆర్.వి.మహేందర్ కుమార్‌తో కలిసి ఆయన మాట్లాడారు. తెలంగాణ వ్యాప్తంగా 33 జిల్లా కేంద్రాల్లో మున్నూరుకాపు విద్యార్థుల హాస్టళ్ల నిర్మాణానికి 2 ఎకరాల స్థలం, రూ.5కోట్ల నిధులు కేటాయించాలన్నారు. కోకాపేట్‌లో మున్నూరుకాపు ఆత్మగౌరవ భవన నిర్మాణం కోసం రూ.20కోట్లు నిధులు కేటాయించాలన్నారు. మంత్రివర్గ విస్తరణలో మున్నూరుకాపులకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ నామినేటెడ్ పదవులలో మున్నూరుకాపులకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

మేరు కులస్తులకు రాజకీయ ప్రాధాన్యత కల్పించాలి



సుందరయ్యవిజ్ఞానకేంద్రం: ఆర్థికంగా.. సామాజికంగా.. రాజకీయంగా వెనుకబడిన మేరు కులస్తులకు అన్ని రాజకీయ పార్టీలు రాజకీయ ప్రాధాన్యం కల్పించాలని మేరు కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కీర్తి రాజగోపాల్ అన్నారు. ఆదివారం బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో మేరు కుల సంఘం ఎన్నికల సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కీర్తి రాజగోపాల్ హాజరై మాట్లాడుతూ.... మేరు కులస్తులు ఐక్యంగా ఉంటే ఆర్థికంగా నిలదొక్కుకోవడంతో పాటు మన హక్కులను సాధించుకోగలమని అన్నారు. బేషజాలకు పోకుండా మేరు కులస్తులు అంతా ఏకమై ఒక తాటిపైకి రావాలని కోరారు.

ఆగస్టు 18న మేరు కుల సంఘం ఎన్నికలు

కుతంత్రాలకు స్వస్తి పలికి ఐక్యంగా ముందుకు సాగాలని కోరారు. ఈ మేరకు ఆగస్టు 18న మేరు కుల సంఘం ఎన్నికలు జరుగుతాయని ప్రతి ఒక్కరూ పాల్గొని ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అడ్‌హక్ కమిటీ కన్వీనర్ అడప వెంకటేశ్వరరావు, కోకన్వీనర్ తాళ్ల వెంకటేశ్వరావు, ఉపాధ్యక్షులు గంగాకిషన్. డి. కొండ నర్సింగరావు, ఎస్‌బీ సంగెవార్, వెంకటేష్,సత్యనారాయణ, అన్ని జిల్లాల నుంచి అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ప్యానెల్ లోని సభ్యులందరూ తదితరులు పాల్గొన్నారు.



ఎల్‌బీనగర్ జోన్ పరిధిలోని చంపాపేట, హస్తినాపురం, బీఎన్‌రెడ్డి, కొత్తపేట డివిజన్లలో శ్రావణమాస బోనాలను ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రతీ ఇంటి నుంచి అమ్మవారికి బోనం సమర్పించేందుకు వచ్చిన భక్తులతో ఆలయాల పరిసరాలన్నీ కిటకిటలాడాయి. సంప్రదాయ దుస్తులు ధరించి బోనాలతో వస్తున్న మహిళల ముందు డప్పుల మోతలు, జానపద పాటలతో హోరెత్తించారు. పలుకాలనీలలోని పోచమ్మ, ఈదమ్మ, మైసమ్మ వంటి పలు గ్రామ దేవతల ఆలయాలు కిక్కిరిసిపోయాయి.

–చంపాపేట

అమ్మవార్లకు బోనం.. ప్రణమిల్లిన భక్తజనం


అమ్మవారిని దర్శించుకుంటున్న కార్పొరేటర్ వంగ మధుసూదన్‌రెడ్డి


బోనాలతో వస్తున్న మహిళలతో కార్పొరేటర్ లచ్చిరెడ్డి


ఉత్సవాల్లో పాల్గొన్న కార్పొరేటర్ పవన్‌కుమార్


పూజలో పాల్గొన్న కర్మన్‌ఘాట్ ధ్యానాంజనేయ ఆలయ చైర్మన్ నల్లా రఘుమారెడ్డి



పోచమ్మ అమ్మవారికి నైవేద్యం సమర్పించుకుంటున్న భక్తులు


కొత్తపేటలో బొడ్రాయికి పూజలు నిర్వహిస్తున్న వజీర్ ప్రకాష్‌గౌడ్

వసతుల కల్పనకు కృషిచేస్తా

హస్తినాపురం: డివిజన్ పరిధిలోని విశ్వేశ్వరయ్య ఇంజినీర్స్ కాలనీలో మరిన్ని వసతుల కల్పనకు కృషి చేస్తానని డివిజన్ కార్పొరేటర్ బానోతు సుజాతానాయక్ అన్నారు. ఆదివారం కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు కార్పొరేటర్‌ను కలిసి సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. రోజురోజుకు పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ప్రజలకు మౌలిక వసతులు కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అమర్‌నాథ్ యాదవ్, గోపిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

రైతు బజార్‌లలో కూరగాయల ధరలు



దిల్‌సుఖ్‌నగర్: సరూర్‌నగర్/వనస్థలిపురం రైతుబజార్‌లలో కూరగాయల ధరల వివరాలు.. టమోటా రూ.23, వంకాయ రూ.45, బెండ రూ.28, పచ్చిమిర్చి రూ.60, కాకరకాయ రూ.32, బీరకాయ రూ.35, కాలిఫ్లవర్ రూ.23, క్యాబేజీ రూ.25, క్యారెట్ రూ.40, దొండ రూ.28, ఆలుగడ్డ రూ.37, ఉల్లిగడ్డ రూ.40, గోకరకాయ రూ.28, దోసకాయ రూ.15, సొరకాయ రూ11, పొట్లకాయ రూ.18, అరటికాయ రూ.11, చిక్కుడుకాయ రూ.65, అర్వి రూ.40, మునగ రూ.35, చిలుకడ దుంప రూ.50, బీట్‌రూట్ రూ.28, కీర రూ.31, బీన్స్ రూ.50, క్యాప్సికమ్ రూ.50. ఈ ధరలు సోమవారం ఉదయం 9 గంటల వరకు వర్తిస్తాయి.

నియామకం


బాతరాజు నరసింహ

దిల్‌సుఖ్‌నగర్: భారత కమ్యూనిస్టు పార్టీ(సీపీఐ) రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యుడిగా ఆర్‌కేపురం డివిజన్ ఎన్టీఆర్‌నగర్‌కు చెందిన బాతరాజు నరసింహ నియామకం అయ్యారు. ఆయన మాట్లాడుతూ.. సీపీఐ పార్టీ బలో పేతానికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. నా ఎన్నికకు సహకరించిన జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగన్న, సభ్యులు పానుగంటి పర్వతాలుకు ధన్యవాదాలు తెలిపారు.

కాలనీ సమస్యల పరిష్కారానికి కృషి

ఉప్పల్: చిలుకానగర్ డివిజన్ పరిధిలోని కాలనీలు, బస్తీల్లో ఎలాంటి సమస్యలున్నా తన వంతుగా పరిష్కరించేందుకు కృషి చేస్తామని చిలుకానగర్ డివిజన్ బీఆర్ఎస్ నేత బన్నాల ప్రవీణ్ అన్నారు. ఈ మేరకు ఆదివారం రాఘవేంద్రనగర్ కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కాలనీలో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ఎమ్మెల్యే చొరవతో 243 గజాల స్థలం కేటాయించడంపై కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం పలు సమస్యలను స్థానికులు ఆయన దృష్టికి తీసుకురాగా.. త్వరలోనే పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. కాలనీ అధ్యక్ష, కార్యదర్శులు, కౌశిక్, సోమేష్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

యువమోర్చా ఆధ్వర్యంలో తిరంగా బైక్ ర్యాలీ


ర్యాలీలో పాల్గొన్న బీజేపీ నాయకులు

సైదాబాద్: హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీజేపీ భాగ్యనగర్ జిల్లా అధ్యక్షుడు సంరెడ్డి సురేందర్‌రెడ్డి కోరారు. భాగ్యనగర్ జిల్లా భారతీయ జనతా యువమోర్చా ఆధ్వర్యంలో నిర్వహించిన తిరంగా బైక్‌ర్యాలీలో ఆయన పాల్గొని మాట్లాడారు. హర్ ఘర్ తిరంగా కార్యక్రమాల్లో భాగంగా సోమవారం పాఠశాల విద్యార్థులతో తిరంగా ర్యాలీ, మంగళవారం సామూహిక జనగణమన జాతీయ గీతాలాపన నిర్వహిస్తున్నామన్నారు. సైదాబాద్ డివిజన్ చింతచెట్టు చౌరస్తా నుంచి మొదలైన బైక్ ర్యాలీ దిల్‌సుఖ్‌నగర్ ప్రధాన రహదారి, మలక్‌పేట, నల్గొండ చౌరస్తా, చంచల్‌గూడ, మలక్‌పేట ఏసీపీ చౌరస్తా నుంచి సైదాబాద్–సరూర్‌నగర్ రహదారి మీదుగా సాగింది.

పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలి

నాగోలు: పర్యావరణ పరిరక్షణలో అందరూ భాగస్వాములు కావాలని జిల్లా లయన్స్ క్లబ్ హెల్త్ క్యాంప్ చైర్మన్ డాక్టర్ విజయరంగ అన్నారు. జూనియర్ చాంబర్ ఇంటర్నేషనల్ ఆత్రేయ ఆధ్వర్యంలో ఆదివారం నాగోలులోని సంస్కృతీ వరల్డ్ స్కూల్, తట్టిఅన్నారంలో వన మహోత్సవం నిర్వహించి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా విజయరంగ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు చెట్లు నాటడం బాధ్యతగా భావించాలన్నారు. ఈ కార్యక్రమంలో బొగ్గారపు కార్తిక్, గోవింద్, రోహన్, అభిషేక్ పాల్గొన్నారు.


మొక్క నాటుతున్న విజయరంగ, బొగ్గారపు కార్తిక్

గంగపుత్రుల అభ్యున్నతికి చేయూతనిస్తాం


గోల్నాకలో గంగపుత్ర సంఘం కమ్యూనిటీహాల్ ప్రారంభోత్సవంలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

అంబర్‌పేట: అంబర్‌పేట నియోజకవర్గంలో సామాజిక భవనాల నిర్మాణానికి తనవంతు చేయూతను ఇస్తున్నని ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ తెలిపారు. ఆదివారం బాగ్‌అంబర్‌పేట డివిజన్ వాంబె కాలనీలో గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో నిర్మించిన కమ్యూనిటీహాల్‌ను కార్పొరేటర్ బి.పద్మావెంకటరెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గంలో ప్రతి సామాజికవర్గానికి కమ్యూనిటీహాల్ ఉండేలా చొరవ తీసుకుంటామని అన్నారు. గంగపుత్రుల అభ్యున్నతికి తనవంతుగా అండగా ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బి.వెంకట్‌రెడ్డి, గంగపుత్ర సంఘం అధ్యక్షుడు రంగస్వామి, కార్యదర్శి సుధాకర్, సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

ఐక్యతతోనే హక్కుల సాధన

అంబర్‌పేట: సామాజిక భవనలను సద్వినియోగం చేసుకొని ఐక్యతను చాటాలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. మండేపల్లి గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో గోల్నాక డివిజన్ కమాలనగర్‌లో నిర్మించిన కమ్యూనిటీహాల్‌ను కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, ఎమ్మెల్యేలు ముఠాగోపాల్, కాలేరు వెంకటేష్, బీజేపీ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు గౌతమ్‌రావు, కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్ గౌడ్, మాజీ కార్పొరేటర్ కె.పద్మావతిరెడ్డిలు కలిసి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. ఐకమత్యంగా ఉంటేనే సామాజిక హక్కులు, సమస్యలను పరిష్కరించుకొవచ్చని అన్నారు. గంగపుత్రుల అభ్యున్నతికి తనవంతు చేయూతను ఇస్తానన్నారు. ఈ కార్యక్రమంలో గంగపుత్ర సంఘం నాయకులు మెట్టు సాయికుమార్, కాశీరామ్, సందిరి శ్రీనివాస్, మాల్ యాదగిరి, ప్రవీణ్‌కుమార్, సింగితం సాయిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

వర్సిటీల సమస్యలపై నేడు నిరాహారదీక్ష

ఉస్మానియా యూనివర్సిటీ: రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని, వీసీలను నియమించాలని సోమవారం నిరాహార దీక్షలు చేపట్టనున్నట్లు ఏబీవీపీ నాయకులు ఆదివారం తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 7 నెలలు కావస్తున్నా ఇంత వరకు విద్యాశాఖ మంత్రిని నియమించలేదని, రాష్ట్రంలోని 10 వర్సిటీలకు మూడు నెలలుగా పర్మనెంట్ వీసీలు లేకుండా పాలన సాగిస్తున్నారని ధ్వజమెత్తారు. ఉ.10.30 గంటలకు ఆర్ట్స్ కాలేజీ ఎదుట జరిగే దీక్షలో విద్యార్థులు, ఉద్యోగులు, అధ్యాపకులు పాల్గొనాలని ఏబీవీపీ స్టేట్ ఆల్ యూనివర్సిటీస్ కన్వీనర్ జీవన్ కోరారు.

వైద్య శిబిరానికి స్పందన



హయత్‌నగర్: హయత్‌నగర్‌లోని కేబీకే కలర్స్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఆదివారం హయత్‌నగర్ డివిజన్‌లోని ముదిరాజ్ కాలనీలో నిర్వహించిన చిన్న పిల్లల ఉచిత వైద్య శిబిరానికి స్పందన లభించిందని నిర్వాహకులు పేర్కొన్నారు. సుమారు వంద మంది పిల్లలకు వైద్య సేవలు అందించినట్లు ఆసుపత్రి సీఈఓ డాక్టర్ భరత్ కుమార్ తెలిపారు. మారిన వాతావరణ పరిస్థితుల కారణంగా పిల్లలు వైరల్ ఫీవర్ బారిన పడుతున్నారని, పిల్లలకు సరైన వైద్య సేవలు అందించేందుకే పేదలు నివసించే కాలనీలలో వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు వాసు, నరేష్, విలియం, సిబ్బంది పాల్గొన్నారు.

తెలుగు భాషా పరిరక్షణకు కృషి


ప్రశంసాపత్రాలు అందుకున్న చిన్నారులతో ఫౌండేషన్ సభ్యులు

నాగోలు: తెలుగు భాషా పరిరక్షణకు నిరంతరం కృషి చేస్తున్నామని కొమర్రాజు ఫౌండేషన్ అధ్యక్షుడు కేవీ జ్ఞానకుమార్ పేర్కొన్నారు. కొత్తపేట డివిజన్ న్యూనాగోలు కాలనీలో ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం తెలుగు భాగవతం పద్యాల పోటీని నిర్వహించారు. ఈ సందర్భంగా జ్ఞానకుమార్ మాట్లాడుతూ.. త్వరలో ఫౌండేషన్ దశమ వార్షికోత్సవ సందర్భంగా దేశభక్తి, లలిత గేయాలు పోటీలను కూడా నిర్వహిస్తామన్నారు. పోటీల్లో పాల్గొన్న చిన్నారులు, చావలి గాయత్రి (ప్రథమ) భోనగిరి కనిష్క (ద్వితీయ) చావలి కార్తికేయ (తృతీయ) బహుమతులు గెలుచుకున్నారు.

గిరిజన సంప్రదాయాలకు ప్రతీక తీజ్


తీజ్ వేడుకల్లో పాల్గొన్న శ్వేతమధుకర్‌రెడ్డి

సైదాబాద్: గిరిజన సంప్రదాయాలకు తీజ్ వేడుకలు ప్రతీకలుగా నిలుస్తాయని ఐఎస్‌సదన్ డివిజన్ కార్పొరేటర్ జంగం శ్వేతమధుకర్‌రెడ్డి అన్నారు. ఆదివారం డివిజన్ పరిధిలోని చింతల్‌బస్తీలో నిర్వహించిన తీజ్ వేడుకల్లో కార్పొరేటర్ పాల్గొని మాట్లాడారు. గిరిజన సోదరులు నగరాలు, పట్టణాల్లో స్థిరపడినా తమ సాంప్రదాయాలను యథావిధిగా పాటించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో లచ్చురాం, బాలు నాయక్, దేవీలాల్, శేఖర్, మహేష్, నాగరాజు, వినోద్, రవి పాల్గొన్నారు.

బ్రాహ్మణ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నిక


నూతన కమిటీ సభ్యులు

ఎల్‌బీనగర్: బ్రాహ్మణ వెల్ఫేర్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశాన్ని సచివాలయ నగర్ గాయత్రి భవన్‌లో ఆదివారం నిర్వహించారు. వచ్చే రెండేళ్లకు జరిగిన సాధారణ ఎన్నికలలో గౌరవ అధ్యక్షుడిగా చింతపల్లి మంగపతిరావు, అధ్యక్ష, కార్యదర్శులుగా పోచంపల్లి శ్రీధర్ రావు, నందిరాజు లక్ష్మీ నారాయణ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా బీఎస్ ప్రసాద్, సత్యనారాయణ మూర్తి, పీవీఎల్, నారాయణ రావు, సహాయ కార్యదర్శులుగా సీఎచ్‌వీఆర్‌కే. మూర్తి, పి.శ్రీధర్, ప్రసాద్, సీతారామ శర్మ, కోశాధికారి మూర్తి వాసుదేవ రావు సంఘటనా కార్యదర్శులుగా పోగుల రాంబాబు, ఎన్వీ రమణ రావు, కార్యవర్గ సభ్యులుగా 56 మంది ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

హేమలతకు డాక్టరేట్


హేమలత

ఎల్‌బీనగర్: వనస్థలిపురం ఎన్జీవో కాలనీ చెందిన టి. హేమలత ఉస్మానియా యూనివర్సిటీలో పరిశోధన చేసి పీహెచ్‌డీ పట్టా పొందారు. వికారాబాద్ జిల్లా, కొండల్‌లో ప్రస్తుతం ఆమె స్కూల్ అసిస్టెంట్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. ప్రొఫెసర్ శుద్ధ వాంజపే పర్యవేక్షణలో హిందీ తెలుగు కావ్య రచనలలో శ్రీమద్ భాగవతం –ఒక పరిశీలన' అనే అంశంపై చేసిన పరిశోధనకు ఆమెకు డాక్టరేట్ ప్రదానం చేస్తున్నట్లు అధికారులు ఓ ప్రకటన వెల్లడించారు.

సర్టిఫికెట్ల పంపిణీ



రామంతాపూర్ : వనిత జీవన సేవా సంస్థ ఆధ్వర్యంలో మూడు నెలల పాటు నిర్వహించిన కుట్టుశిక్షణలో ఉత్తీర్ణులైన మహిళలకు ఆదివారం స్థానిక అంబేడ్కర్ భవన్‌లో సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షురాలు ఆకుల సుభాషిణి మాట్లాడుతూ.. కుట్టు శిక్షణ విజయవంతంగా పూర్తి చేసిన మహిళలందరికీ త్వరలోనే ఉచితంగా కుట్టుమిషన్లు అందజేసేలా కృషి చేస్తున్నట్లు వివరించారు. త్వరలోనే తమ సంస్థ ఆధ్వర్యంలో మహిళలకు ఎంబ్రాయిడరీ జర్దోసి తదితర కోర్సుల్లో కూడా శిక్షణ ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. సంస్థ సభ్యులు డాక్టర్ ఆకుల సురేష్, బుర్ర మహేందర్, వెంకన్న, సువర్ణ, మాధవి తదితరులు పాల్గొన్నారు.